మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :121 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 27-09-2024 పేజీలు :4 వెల : 2రూ

# సవాళ్లు - ప్రతిసవాళ్లు..

## తెలంగాణలో బుల్డోజర్ సెగలు..



**నమస్తే హైదరాబాద్ :** అక్రమార్కులను హడలెత్తిస్తోన్న హైడ్రా, ఇప్పుడు సూపర్ పవర్. ఇప్పటికే తెలంగాణ కేబినెట్ హైడ్రాకు చట్టబద్ధతకల్పిస్తూ నిర్ణయం తీసుకుంది.. మిషన్ మూసీ ప్రక్షాళనలో హైడ్రాకు ఫుల్ పవర్స్ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. తాజాగా హైడ్రాలో కొత్తగా 169 సిబ్బందిని కేటాయించారు. డిప్యుటేషన్‌పై వివిధ విభాగాల్లోని సిబ్బందిని హైడ్రాకు అటాక్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. నలుగురు అదనపు కమిషనర్లు, ఐదుగురు డీసీపీలు, 16 మంది ఇన్‌స్పెక్టర్లు, 16 మంది ఎస్సైలు, 60 మంది కానిస్టేబుళ్లు, 12 మంది స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, 10 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు సహా సైంటిస్ట్, తహసీల్దార్లు, సర్వేయర్ ,ఫారెస్ట్ ఆఫీసర్‌తో హైడ్రా మరింత బలోపేతమైంది.తిరుగులేని బాణంలా దూసుకెళ్తోన్న హైడ్రా.. ఇప్పుడు మరింత బలోపేతం అవుతుంది. చెరువులు, నాలాలపై కబ్జాల కబ్జాల తొలగింపుకు సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాకు ఫుల్ పవర్స్ ఇచ్చారు. అయితే, ఆక్రమణలను తొలగించడం మంచిదే.. కానీ సంపన్నుల విషయంలో ఒకలా.. నిరుపేదల విషయంలా మరోలా వ్యవహరిస్తున్నారని కన్నెర్ర చేస్తున్నాయి విపక్షాలు. హైడ్రా పేరుతో హైడ్రామాలు చేస్తున్నారన్నారని ఆరోపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బాధితులకు బీఆర్ఎస్ అండగా వుంటుందన్నారు. అవసరమైతే బుల్డోజర్‌కు అడ్డుగా తాము నిలబడుతామన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా లీగల్ ఎయిడ్ అందిస్తామన్నారు. హైడ్రా ముసుగులో పేదలపై దుర్మార్గపు చర్యలను ఆపాలన్నారు బీజేపీ నేత, ఎంపీ ఈటల రాజేందర్. లేదంటే ఉద్యమం తరహాలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ సర్కారు తప్పుల చిట్టాను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఈటల చెప్పారు. హైడ్రా యాక్టివిటీ హద్దుల్లో ఉండాలంటున్నాయి విపక్షాలు .పర్యావరణ పరిరక్షణే లక్ష్యం.. చెరువులు, నాలాలపై కబ్జాలను తొలగించడమే మార్గం అంటూ హైడ్రాను మరింత స్ట్రెంథెన్ చేస్తోంది సర్కార్. సవాళ్లు -ప్రతిసవాళ్లతో బుల్డోజర్ పాలిటిక్స్ మరింతగా హీటెక్కుతున్నాయి.

# సీబీఐకి కాంగ్రెస్ సర్కార్ రెడ్ సిగ్నల్..

## రాష్ట్రంలోకి రాకుండా నో ఎంట్రీ బోర్డ్!



**నమస్తే హైదరాబాద్ :** సీబీఐకి కర్ణాటక ప్రభుత్వం రెడ్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలోకి నో ఎంట్రీ బోర్డ్ పెట్టేసింది. సడెన్‌గా ఎందుకీ డెసిషన్%ా%? రాష్ట్రంలోని కేసుల దర్యాప్తునకు సీబీఐకి ఇచ్చిన సాధారణ అనుమతిని ఉపసంహరించుకోవాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్థల కేటాయింపు కేసులో సిద్ధరామయ్యపై ప్రత్యేక కోర్టు లోకాయుక్త పోలీసుల విచారణకు ఆదేశించిన కొన్ని గంటల తర్వాత ఈ పరిణామం జరిగింది. ఇదంతా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ముడా స్కాం ఎఫెక్టేనా..? అన్న చర్చ మొదలైంది.మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్కాం కేసులో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య చుట్టూ ఉచ్చుబిగుస్తోంది. ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించి పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, ముఖ్యమంత్రి తన సొంతవాళ్లకు ఇష్టం వచ్చినట్లు స్థలాలు కేటాయిచారంటూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. ముడా కేసును సీబీఐకి అప్పగించాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కర్ణాటక భూభాగంలోకి ఎంటరవ్వొద్దంటూ సీబీఐకి రెడ్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో కేసుల విచారణకు సంబంధించి సీబీఐ అనుమతిని ఉపసంహరించుకుంటున్నట్లు 2లో

## దసరాకి మంత్రివర్గం విస్తరణ ఉండే ఛాన్స్..



**నమస్తే హైదరాబాద్ :** త్వరలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో తన మంత్రివర్గాన్ని విస్తరణ చేపట్టబోతున్నారు. మంత్రివర్గ విస్తరణ లో ఈసారి మైనార్టీ నేతకు మంత్రి పదవి దక్కుతుందా లేదా అనేది ప్రధానంగా చర్చ జరుగుతుంది. మరోవైపు ఇప్పటికే మంత్రివర్గ విస్తరణకు కసరత్తును కూడా పూర్తి చేసినట్లు తెలుస్తోంది. దసరాలోపు మంత్రి వర్గాన్ని చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారట. అయితే ఇప్పుడు మంత్రి పదవి దక్కనున్న మైనార్టీ నేత ఎవరు అనేది ప్రధానంగా చర్చ జరుగుతుందిపీసీసీ అధ్యక్షుడి నియామకం పూర్తి అయ్యాక పెండింగ్ లో ఉన్న మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇందుకు అధిష్టానం కూడా ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. దసరా లోపు పూర్తిస్థాయి విస్తరణ ఉండబోతుందన్నట్లు పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఇప్పటికే స్పష్టమైన సంకేతాలు వస్తున్న నేపథ్యంలో ఆశావాహులు మరొకసారి తన ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ముఖ్యంగా ఈసారి మైనారిటీ వర్గానికి కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఎందుకంటే అసెంబ్లీ ఎన్నికల్లో మైనార్టీ ఓటు బ్యాంక్ బీఆర్ఎస్ కే ఎక్కువ పడింది. ఈ నేపథ్యంలో ఈసారి మంత్రివర్గంలో మైనార్టీకి చోటు కల్పించి జీహెచ్ఎంసీ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థలలో పట్టు సాధించాలని కాంగ్రెస్ భావిస్తుంది. 2లో

## సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు లేఖ




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే కట్టడాలు నిర్మించాల్సిందిపోయి.. ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న నిర్మాణాలను తొలగించేందుకు.. సరైన ప్రణాళిక లేకుండా ఏకపక్షంగా ముందుకెళ్తున్నారు. దీనిపై పేద ప్రజలు చేస్తున్న ఆందోళనలను, వారి మనోవేధనను పరిగణనలోకి తీసుకోకుండా.. కేబినెట్ సమావేశంలో హైడ్రాకు మరిన్ని అధికారాలు కట్టబెట్టడం అన్యాయమన్నారు.హైదరాబాద్ పరిసరాల్లో హైడ్రా ఆధ్వర్యంలో జరుపుతున్న కూల్చివేతలపై పునరాలోచన చేయాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ 2లో

## జోరందుకున్న ఆపరేషన్ 'మూసీ'




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 26: ఆపరేషన్ మూసీ పనులు జోరందుకున్నాయి. మూసీ ప్రక్షాళనపై రాష్ట్ర సర్కార్ స్పీడ్ పెంచింది. మూసీ వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించిన వెంటనే సుందరీకరణ పనులపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందులో భాగంగా మూసీ నిర్వాసితుల గుర్తింపు కోసం సర్వే కొనసాగుతోంది. పునరావాసం కోసం పేదల వివరాల సేకరించే పనిలో పడ్డారు అధికారులు. పునరావాసం తర్వాతే ఇళ్ళు కూల్చివేయాలని సర్కార్ నిర్ణయించింది. అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వాలని 2లో

## కేటీఆర్‌కు నోటీసులు..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్(%ఖు=%) చేసిన వ్యాఖ్యలపై ఆయనకు లీగల్ నోటీసులు అందాయి. తెలంగాణ ప్రభుత్వం శోధ కంపెనీకి ఇచ్చిన అమృత్ పథకం టెండర్లలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై సుజన్ రెడ్డి ఈ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసినందుకు కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ పార్టీకి నోటీసులు అందించారు. తప్పుడు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని సృజన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాగా గత కొంత కాలంగా.. తెలంగాణ ప్రభుత్వం అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడుతోందని ఆరోపిస్తూ 2లో

## పంజాబ్ సీఎం భగవంత్ మాన్.. ఆస్పత్రిలో చేరిక



**నమస్తే హైదరాబాద్** పంజాబ్, సెప్టెంబర్ 26: పంజాబ్ సీఎం భగవంత్ మాన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో ఆయన ఉన్నట్టుండి స్పృహతప్పి పడిపోయారు. దీంతో హుటాహుటీన సీఎం భగవంత్ మాన్‌ను మొహాలీలోని ఫోర్టిస్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మూడు సార్లు ఆయన స్పృహ కోల్పోయిన నీరసించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయనకు మెడికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అసలు ఆయన ఎటువంటి అనారోగ్యంతో బాదపడుతున్నారో అనే విషయం ఇంకా స్పష్టంగా తెలియరాలేదు.ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికారిక ప్రతినిధి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి భగవంత్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉంది. ఆయనకు ప్రస్తుతం రొటీన్ చెక్-అప్‌లు జరుగుతున్నాయి. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మన్‌ను డిశ్చార్జి చేస్తామని అధికార ప్రతినిధి తెలిపారు. అసలు ఆయన అనారోగ్యానికి సంబంధించిన ఖచ్చితమైన కారణం వెల్లడించనప్పటికీ, ముఖ్యమంత్రి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఫోర్టస్ ఆసుపత్రికి చెందిన వైద్యులు మాత్రం సీఎం ఆరోగ్యం గురించి ఎలాంటి ప్రకటన చేయలేదు. కొన్ని రోజుల క్రితం లో బీపీ ఉన్నట్లు సీఎం మాన్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో ఆయనను హుటాహుటిన ఢిల్లీ నుంచి మొహాలీకి తరలించారు.

# సీబీఐకి కాంగ్రెస్ సర్కార్ రెడ్ సిగ్నల్..

ప్రకటించింది. ఈ విషయాన్ని కర్ణాటక న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ స్పష్టం చేశారు. సీబీఐని కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందనే ఆందోళనలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో సీబీఐ విచారణకు బహిరంగ సమ్మతిని ఉపసంహరించుకుంటున్నామని న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ తెలిపారు. సీబీఐ దుర్వినియోగంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సీబీఐకి రిఫర్ చేసిన అన్ని కేసులలో ఇప్పటివరకు ఛార్జిషీట్లు దాఖలు చేయలేదని, చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మండిపడ్డారు. తాము పంపిన అనేక కేసులను దర్యాప్తు చేయడానికి సీబీఐ నిరాకరించిందని, ఇలాంటి ఉదంతాలు చాలానే ఉన్నాయన్నారు. సీబీఐ పక్షపాతంతో ఉన్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు మంత్రి హెచ్‌కే పాటిల్ తెలిపారు. ఇది ముడా కేసుతో సంబంధం లేదని, సీబీఐ తప్పుదారి పట్టకుండా నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి హెచ్‌కే పాటిల్ స్పష్టం చేశారు. సీబీఐ అనుమతి రద్దుకు ముడా స్కాంకు ఎలాంటి సంబంధం లేదంటున్నారు కర్ణాటక ప్రభుత్వ పెద్దలు. సీబీఐ పక్షపాత వైఖరితో పనిచేస్తున్నందునే.. ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నారు. బీజేపీ ఏం చెబితే సీబీఐ అదే చేస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు.. మరో కీలక నిర్ణయానికి కర్ణాటక కేబినెట్ ఆమోదం తెలిపింది. తమ అనుమతి లేకుండా గవర్నర్ అడిగిన సమాచారాన్ని అందించకూడదని రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేసింది.

## పంజాబ్ సీఎం భగవంత్ మాన్.. ఆస్పత్రిలో చేరిక

ప్రస్తుతం మాత్రం ఆయన ఏ కారణం చేత అస్వస్థతకు గురయ్యారనే విషయం ఇంకా సస్పెన్స్ గానే ఉంది. కాగా సీఎం భగవత్ మన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ శిరోమణి అకాలీదళ్ నేత బిక్రమ్ మజిథియా తన అధికారిక ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. “అర్ధరాత్రి, సీఎం సాబ్ ఎమర్జెన్సీగా ఫోర్టిస్ ఆసుపత్రికి వెళ్ళవలసి వచ్చింది. భగవంత్ మన్ జీ త్వరగా కోలుకోండి.. మీకు అంతా బాగానే ఉంటుందని ఆశిస్తున్నాను’ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు

## జోరందుకున్న ఆపరేషన్ ‘మూసీ’

ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. మూసీ నదిని ఆక్రమణ నుంచి విడిపించేందుకు సర్కార్ చర్యలు చేపట్టింది. మూసి రివర్ బెడ్‌లో 2,166 ఇళ్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే అత్యధికంగా హైదరాబాద్ జిల్లా పరిధిలో ఆక్రమణలను అధికారులు గుర్తించారు.

## సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు లేఖ

డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పేరుతో ఓ విభాగాన్ని ఏర్పాటుచేసి, పేదలను రోడ్డుపాలు చేస్తున్నారన్నారు. సాధారణంగా.. ప్రభుత్వాలేవైనా నిర్మాణాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలనుకుంటాయి. చరిత్రలో నిలిచిపోయేలా పేదలకు నిలువ నీడ నిచ్చే ఇండ్లు, రోడ్లు, భవనాలు, బ్యారేజీలు, బ్రిడ్జ్‌లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు కట్టడం, ప్రజలకు ఉపయోగపడే ఇతర నిర్మాణాలపై దృష్టి సారించి ప్రజలకు మేలుచేసేందుకు ప్రయత్నిస్తాయి. కానీ, రేవంత్ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా.. కూల్చివేతల ద్వారా పేరు తెచ్చుకోవాలని భావిస్తున్నట్లు అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. కనీస ప్లానింగ్ లేకుండా విచ్చలవిడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. దీన్ని సాకుగా తీసుకుని కాంగ్రెస్ సర్కార్.. నిర్మాణాత్మక ఆలోచనలకు, ప్రజోపయోగ మౌలికవసతుల నిర్మాణానికి డబ్బుల్లేవన్న కారణాలు చూపుతోందన్నారు. ఎలాంటి ప్రణాళిక లేకుండానే, హడావుడి చేసి నిత్యం వార్తల్లో ఉండే లక్ష్యంతో.. అక్రమ కట్టడాల పేరిట ఇండ్లను కూల్చివేసే మార్గాన్ని ఎంచుకుందని దుయ్యబట్టారు. ఈ ప్రక్రియను.. న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా చేపట్టి ఉంటే బాగుండేదని తెలంగాణ ప్రజల అభిప్రాయపడుతున్నారని గుర్తు చేశారు

## దసరాకి మంత్రివర్గం విస్తరణ ఉండే ఛాన్స్..

అయితే మైనార్టీ వర్గానికి మంత్రి పదవి కేటాయిస్తే ఎవరికి ఇవ్వాలనే దానిపై సీఎం రేవంత్ రెడ్డి తోపాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తర్జనభర్జన పడుతున్నారట. ఇప్పటికే సీనియర్ నేత షబ్బీర్ అలి అదేవిధంగా ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన అమీర్ అలీ ఖాన్, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మాతుల్లా హుస్సేన్, ఫిరోజ్ ఖాన్, అజారుద్దీన్ ల పేర్లు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అడ్వైజర్ గా ఉన్న షబ్బీర్ అలీకి మంత్రి పదవి ఇస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనార్టీ ఓట్ బ్యాంక్ పెంచుకోవచ్చుని హైకమాండ్ ఆలోచిస్తుందట. మరోవైపు ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన అమీర్ ఖాన్ పేరు కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆయనకు ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారని కూడా గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఇక ఫిరోజ్ ఖాన్ విషయానికొస్తే హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో దమ్మున్న మైనార్టీ నేతగా పేరు ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, పార్లమెంటు ఎన్నికల్లో టికెట్ కోసం ఆశించి భంగపడ్డారు. ఇదే హైకమాండ్ నేతల దృష్టిలో పడేలా చేసింది. అయన పేరు కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మాతుల్లా హుస్సేన్ ను మంత్రివర్గంలోకి తీసుకుంటే, ఏ విధంగా ఉంటుందని ఆలోచనలో కాంగ్రెస్ తోపాటు సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. మొత్తానికి మరి మైనార్టీ నేతల్లో ఎవరికి ఈసారి మంత్రివర్గంలో బెర్తు దక్కుతుందో అనేది దసరా వరకు వేసి చూడాల్సిందే..!

## కేటీఆర్‌కు నోటీసులు..

వెంటనే విచారణ చేపట్టి.. నిజాలను బహిర్గతం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి అధీనంలో ఉన్న పురపాలక శాఖ ద్వారా కేంద్రం అమలు చేస్తున్న అమృత్ టెండర్ల విషయంలో భారీగా అక్రమాలకు పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు.రేవంత్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని బంధువులకు మోసపూరితంగా వందల కోట్ల కాంట్రాక్టులు దక్కేలా చేశారనేది ఆయన ప్రధాన ఆరోపణ. రేవంత్ కుటుంబానికి సంబంధించి అర్హత లేని కంపెనీలకు కాంట్రాక్టులు కేటాయించారని కేటీఆర్ అన్నారు. సీఎం బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన సంస్థకు ఏకంగా రూ.8 వేల 888 కోట్ల విలువైన టెండర్‌ను అక్రమంగా కట్టబెట్టారన్నారు. కేటీఆర్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నేతలతో పాటు, బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఖండించారు. ఈ అంశంపై కేటీఆర్‌కు ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని, సృజన్... రేవంత్ రెడ్డికి సొంత బావమరిది కాదని, తనకు అల్లుడని చెప్పారు. సృజన్‌కు రాజకీయాలతో సంబంధం లేదని వివరించారు.

# సిద్ధార్థ నగర్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాప కమిటీ

కాజిపేట్ సెప్టెంబర్ 26 టనమస్తే హైదరాబాద్ఉః కాజీపేట లోని సిద్ధార్థ నగర్ ఐలమ్మ జంక్షన్ వద్ద తెలంగాణ వీరనారి 129వ జయంతి కార్యక్రమం ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాప కమిటీ చైర్మన్ మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు జరిగినాయి ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల కులాల ప్రముఖులు విచ్చేసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఐలమ్మ విగ్ర ప్రతిష్టాప కమిటీ సభ్యులు ఎన్నాళ్ల గిరి రమేష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దొరల ఆగడాలను ఎప్పటికప్పుడు ఉద్యమిస్తూ పోరాటం చేసిన మహాయోధురాలు చాకలి ఐలమ్మ అని తెలియజేసినారు ఇంకా ఈ కార్యక్రమంలో గబ్బెట శ్రీనివాస్ ఎండి అఫ్జల్ మిట్టపల్లి రమేష్ చాంద్ పాషా సమ్మయ్య



పాలడుగుల సురేందర్ రజక సంఘం నాయకులు ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామ పంచాయతీ వద్ద తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు సందర్భంగా గురువారం చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన రజక సంఘం నాయకులు పైండ్ల వెంకటరమణ. జిల్లా మహిళా అధ్యక్షురాలు పైండ్ల యాకమ్మ, దొడ్డి కొమరయ్య వారసులు దొడ్డి బిక్షపతి, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్ , మాజీ ఉపసర్పంచ్ నాగేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి సుధాకర్, కాడబోయిన శ్రీనివాస్, కాడబోయిన కుమార్, మహేష్ ,పవన్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా బాష్పాక కుమార్, కృష్ణ, సిపిఐ నాయకులు బెజగం ఎల్లయ్య, పంగ కృష్ణ, అంజయ్య, రవి ,కృష్ణయ్య , సిఐటియు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, తదితరులు, కార్యక్రమంలో పాల్గొన్నారు,

# కూకట్ పల్లిలో ఎన్ని చెరువులు కబ్జా అయ్యాయో లెక్కలు తీద్దామా

- కేటీఆర్ భాష మార్చుకో ..
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.”




కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) : మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ నిన్న కూకట్ పల్లి నియోజకవర్గంలో పర్యటిస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, శ్రీకాంత్ యాదవ్, లింగం యాదవ్, వెంకటరమణ. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని బాగు చేయండి, హైడ్రా పేరుతో భయపెట్టొద్దు, అక్రమ కట్టడాల పేరుతో సామాన్యుల్ని భయపెడుతున్నారని, అయ్యప్ప సొసైటీ లో ముఖ్యమంత్రి సోదరులు అరాచకం సృష్టిస్తున్నారని కేటీఆర్ పనికి మాలిన మాటలు మాట్లాడుతున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు 2014 లో జేసీబీలు పెట్టి అయ్యప్ప సొసైటీ కూల్చేస్తాం అని నాటకాలాడి ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. గతంలో నాళాల పై 28 వేల అక్రమ కట్టడాలు ఉన్నాయని చెప్పింది మీ నాన్న కెసిఆర్, మీరు అధికారంలో ఉన్న పదేళ్లలో 28 వేలు కాస్త 58 వేల అక్రమ కట్టడాలయ్యాయని అన్నారు. కూకట్ పల్లికి వచ్చావు కేటీఆర్ నీ పక్కనే కబ్జా కోరు అయిన మీ పార్టీ స్థానిక ఎమ్మెల్యేని కూర్చోపెట్టుకుని అక్రమ నిర్మాణాలు గురించి, కబ్జాల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. కూకట్ పల్లి లో గత పదేళ్లలో ఎన్ని చెరువులు కబ్జాలు అయ్యాయో అని లెక్క తిద్దామని అన్నారు. కేటీఆర్ మీరు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నపుడు మీరు కూకట్ పల్లి వచ్చారు చెరువుల అక్రమ కట్టడాలకు అనుమతులు ఎవరిచ్చారు మీరు కాదా అని ప్రశ్నించారు.

# వెంపటిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, రజక సంఘం నాయకులు





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 26: తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రజక సంఘం కుల బాంధవులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని తెలిపారు. ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తితో తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వీరేందర్,రజక సంఘం అధ్యక్షులు ఐతరాజు అంజయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న,గ్రామ ఉపాధ్యక్షులు మురుగుండ్ల వీరయ్య, రజక సంఘం నాయకులు మడిపెద్ది సోమ నర్సయ్య, వెంకన్న, శ్రీనివాసు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, ఉప్పుల రాంబాబు యాదవ్, కొండ రాజు, మాచర్ల అనిల్,గ్రామ నాయకులు మాదరబోయిన రవి, పులుగుజ్జ నరసయ్య, కొండగడుపుల ఎల్లయ్య, ఎనగందుల మల్లేష్ నేత, పుల్లూరు రమేష్, దినేష్,రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 26: తుంగతుర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ జయంతి వేడుకలు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం తాటికొండ సీతయ్య మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో పాల్గొన్న వీర నారీ మణి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. నిరుపేద రజక కుటుంబం లో జన్మించిన అవిలమ్మ విసునూరు దేశముఖు రామచంద్రారెడ్డి చేస్తున్న దౌర్జన్యాన్ని ఎదిరించి పోరాడిన వీర వనిత.. ఆమె యొక్క త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియ చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, గోపగాని శ్రీనివాస్, మల్లెపాక వెంకన్న, అంగోతు నరేష్, గుగులోతు విరోజీ,



కుంటపెల్లిసుధాకర్, ఏగురి కిరణ్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క జార్జిరెడ్డి

- పిడిఎస్యు చరిత్ర అంతా పోరాటలమయం
- పిడిఎస్యు 50 వసంతాల స్వర్ణోత్సవాల సందర్భంగా భారీ విద్యార్థి ప్రదర్శన
- ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి




నమస్తే హైదరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 26: భారత విద్యార్థి ఉద్యమాలకు పిడిఎస్యు దిక్సూచిలా నిలిచిందని, పిడిఎస్యు చరిత్ర అంతా పొరాటలమయం అని పిడిఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు.లిఈ రోజు పిడిఎస్యు 50 వసంతాల స్వర్ణోత్సవం సందర్బంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60ఫీట్లా రోడ్డు నుండి కొత్త బస్టాండ్ మీదుగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా పిడిఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ 50 ఏళ్ల లో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య సాధన ,సమసమాజ స్థాపనే ధ్యేయంగా పిడిఎస్యు పోరాడుతుందని అన్నారు. నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో, కత్తుల వంతెన పై నెత్తుటి కవాతు చేసిన పి.డి. ఎస్.యు. 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి,కోలాశంకర్,రంగవల్లి, చేరాలు,రమణయ్య, సాంబయ్య,వీరారెడ్డి, రియాజ్ లు తమ వేడి నెత్తురు ను ధార పోశారని గుర్తు చేశారు. పిడియస్యూ ఆవిర్భావం నాటినుండి అధిక ధరలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా, ఆశ్రిత పక్షపాతం, అవినీతికి వ్యతిరేకంగా, కుల వివక్షత, మతోన్మాదానికి వ్యతిరేకంగా, మహిళలపై దాడులు, సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని వారు తెలిపారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సంఘటితంగా ఉద్యమించాలని అన్నారు. ఈ క్రమంలో 50ఏళ్ల తర్వాత కూడా భవిష్యత్ తరాలకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ పిడి ఎస్ యు పోరాటాలు చేస్తుంది అన్నారు. ఈ నెల 30న హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పిడిఎస్యు 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభలో విద్యార్థినీ,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు పూర్వ జిల్లా నాయకులు పిడమర్తి లింగయ్య, జిల్లా నాయకులు విజయ్, వినయ్, రాజు, మహిత, లత, రేణుక, మోహన్, శంకర్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు



కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్): పోరాడితే పోయేదేమీ లేదు అంటూ తెగువ చూపిన చాకలి ఐలమ్మ ను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత మహిళలు ముందుకు సాగాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి మూసాపేట్ లోని రజక సంఘం అధ్యక్షులు నోముల సుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర నారి ఐలమ్మ అంటూ కొనియాడారు రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ పోరాటస్ఫూర్తి భావితరాలకు ఆదర్శమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి దారి కోటి లోని మహిళా కళాశాలకు ఆమె పేరు పెట్టడం మహిళల పట్ల ఉన్న గౌరవభావాన్ని తెలియజేస్తుందన్నారు. అనంతరం అక్కడి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నాగిరెడ్డి, తూము వేణు, వెంకటేశ్వరరావు, ప్రతాప్ రెడ్డి, కర్కే పెంటయ్య , రఘు ,పుష్ప రెడ్డి, , నయీమ్, సతీష్ గౌడ్ ,చున్ను పాషా , సుధాకర్, ప్రకాష్, జమీర్ , షకీల్ ,అరుణ్, సచిన్, శివ చౌదరి ,బచ్చుమల్లి సంధ్య, జోజమ్మ, కర్రమ్మ , తదితరులు పాల్గొన్నారు

# తుంగతుర్తి మండలంలో అత్యధికంగా సొసైటీ రైతులకు రుణమాఫీ

## సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 26: తుంగతుర్తి మండల కేంద్రంలోని అన్ని బ్యాంకుల కంటే అత్యధికంగా సొసైటీలో అప్పు తీసుకున్న రైతులకు అందరికీ రుణమాఫీ జరిగిందని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు సొసైటీ సహకార సంఘం కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన మహాజన సభలో పాల్గొని మాట్లాడారు. గడిచిన ఆరు నెలల్లో 32 కోట్ల 33 లక్షల 16 వేల 326 రూపాయల టర్నోవర్ సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీలో సొసైటీలో 830 మంది రైతులకు గాను ఐదు కోట్ల ఎనిమిది లక్షల రుణమాఫీ డబ్బులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కొత్తగా



రుణాలు తీసుకోవాలనుకున్న రైతులకు దాదాపు 60 లక్షల రూపాయలు రుణాలు మంజూరు చేయడం జరిగింది. ఇంకా రుణాలు కావలసిన రైతులు సంయమనం పాటిస్తూ సొసైటీ బ్యాంకులో రుణాలు పొందగలరు. అలాగే రైతులకు వివిధ పంటలకు సంబంధించిన ఎరువులు, విత్తనాలు, డిఏపి బస్తాలు అందుబాటులో ఉన్నాయని అవసరం ఉన్న రైతులు సంబంధిత సొసైటీలో కొనుగోలు చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది మరియు సింగిల్ విండో డైరెక్టర్లు మజీద్, యాకయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపైకి మోరి నీళ్లు ఇబ్బంది పడుతున్న రహమత్ నగర్ కాలనీవాసులు



కాజిపేట్ సెప్టెంబర్ 26 (నమస్తే హైదరాబాద్ ) 62 వ డివిజన్ రహమత్ నగర్ కాజీపేట కాలనీవాసులు వర్షాలు కురవడం వలన మోరీలలో నీళ్లు నిండి రోడ్డుపైన నీరు ప్రవహిస్తున్నాయి కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు స్థానిక సమస్యల పిలుపుమేరకు స్థానిక నాయకులు ఎండి నజీర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనస్ షేక్ భాస్కర్ పిల్లి కమలాకర్ ఎండి ఫారెన్ కలాకర్ ఎండి అక్బర్ చోటు కనకం ప్రసాద్ ప్రవీణ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు రహమత్ నగర్ గోదాం పక్క మూరి కే సి ఐ వాళ్లు బ్లాక్ చేయడం వలన మోరి నీళ్లు వెనక్కి రావడం మొరి నీళ్లు ఇంట్లోనికి రావడం వలన ఇంట్లో ఉన్న వాళ్ళ బయటకి రాలేకపోతున్నారు అట్లాగే వీధి దీపాలు వెలగడం లేదు రాత్రిపూట చీకటిగా ఉండడం కుక్కల బెడద కూడా ఉన్నదని మోరి నీళ్లు నల్ల నీళ్లల్లో కలవడం వలన మంచినీళ్లు పట్టుకోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము మోరీ నీళ్లు చేరడం వలన దుర్వాసన రావడం పిల్లలకు అనేక రోగాలు రావడం జరుగుతున్నది ఈ సమస్యను వెంటనే మున్సిపల్ సిబ్బంది పరిష్కరించగలరని మా యొక్క మనవి స్థానిక వాసులు ఎస్కే కరీమా సిహెచ్ కవిత రాణి సునీత కాలనీవాసులు మున్సిపల్ సిబ్బందిని కోరడం జరిగింది

# జనసంచారం నుంచి జంగల్ లోకి కోతులు...

నాగారం,నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 26) జన సంచారం నుంచి జంగల్ (అడవి )లోకి కోతులను పంపించే కార్యక్రమం గురువారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో జరిగింది. గ్రామంలో కోతులు చిన్నపిల్లలు,వృద్ధులపై దాడి చేయడం, పంటలపై దాడి చేసి పంటలను నష్టపరచడం ఇళ్లల్లోకి జొరబడి పప్పులు,బియ్యం, ఆహారం ఎత్తుకెళ్లడం లాంటి సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. కోతుల బెడద వలన విసిగిపోయిన గ్రామ ప్రజలు వాటిని ఊరు నుండి వెళ్ళగొట్టే ప్రయత్నంలో భాగంగా స్వచ్ఛందంగా చందాలు వేసుకొని కోతులు పట్టే వాళ్ళని పిలిపించి వాటికి ఎలాంటి హాని జరగకుండా పట్టి అడవి ప్రాంతంలోకి వదిలిపెట్టడం జరిగింది. కోతులను పట్టే వ్యక్తి రాజు మాట్లాడుతూ కోతులకు ఎలాంటి హాని జరుగకుండా చాక చక్యంతో పట్టి అడవి ప్రాంతం లో విడిచిపెడతామని ఇతర గ్రామాలలో కోతులను పట్టించాలనుకుంటే 9392162439



నెంబర్ కి ఫోన్ చేసి సంప్రదించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో శాగంటి అంజయ్య, కుంటపెళ్ళి సుధాకర్, మల్లెపాక ముత్తయ్య,మల్లెపాక వెంకన్న, మల్లెపాక సైదులు, శాగంటి రాములు,చిప్పలపెల్లి వెంకనర్సు, కుంటపెళ్ళి పాపయ్య పంచాయతీ సిబ్బంది మర్రిపెల్లి వీరయ్య, శాగంటి రవి,గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సై కొట్టారంటూ ఓ వ్యక్తి ఎంతపని చేశాడంటే..

నమస్తే హైదరాబాద్ : జగిత్యాల, సెప్టెంబర్ 26: ఎస్సై కొట్టడంతో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది. శివప్రసాద్ అనే వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఈనెల 22న ఈ ఘటన చోటు చేసుకుంది. తీవ్ర గాయపడిన శివప్రసాద్‌ను హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉందంటూ వైద్యులు తెలిపారు. అయితే ఎస్సై కొట్టడం వల్లే సదరు వ్యక్తి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డంటూ బాధితుడి సోదరి సోషల్ మీడియాలో వీడియోను విడుదల చేసింది. ప్రస్తుతం వీడియో వైరల్‌గా మారింది. ఎస్సై కొట్టడం వల్లే ఇంతటి దారుణం అంటూ శివప్రసాద్ సోదరి ఆరోపించారు.

# సినిమా



## ఒక్కటంటే ఒక్క హిట్టు కూడా లేదు..



రీసెంట్ డేస్ లో చాలా మంది హీరోయిన్స్ టాలీవుడ్‌లోకి పరిచయం అవుతున్నారు. కొంతమంది ఓవర్ నైట్‌లో స్టార్స్ అవుతున్నారు. మరికొంతమంది వరుస అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతున్నారు. ఇక పై ఫొటోలో కనిపిస్తున్న హాట్ బ్యూటీ కూడా అంతే.. అందం అభినయం ఉన్న ఈ వయ్యారి.. తక్కువ సమయంలో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. కుర్రకారు ఈ అమ్మడి అందానికి ఫిదా అయ్యారు. ఆమె కోసమే సినిమాకు వెళ్లే వారు.. ఓటీటీలో ఆమె సినిమాను పదే పదే చూసేవారు కూడా ఉన్నారు. అంతలా తన అందంతో ఆకట్టుకుంది ఆ బ్యూటీ.. కానీ ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే ఆమె నటించిన సినిమాలు ఒక్కటంటే ఒక్కటీ కూడా హిట్ కాలేదు. కానీ ఆమెకు మాత్రం అవకాశాలు వస్తూనే ఉన్నాయ్.. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టారా.?వరుస సినిమాలు ఫ్లాప్ అయితే చాలా మంది మెల్లగా ఇండస్ట్రీ నుంచి కనుమరుగవుతూ ఉంటారు.. కానీ ఈ బ్యూటీకి మాత్రం అవకాశాలు వస్తూనే ఉన్నాయి. దానికి కారణం .. ఆమె అందాలు. చాలా మంది ముద్దుగుమ్మలు నటనతో పాటు గ్లామర్ తో ఆకట్టుకుంటూ ఉంటారు. కానీ కొంతమంది తమ అందచందాలతో హైలైట్ అవుతూ ఉంటారు వారిలో ఈ బ్యూటీ ఒకరు.. ఆమె కావ్య థాపర్.కావ్య థాపర్ ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ మాయ పేరేమిటో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఆతర్వాత వరుసగా ఏక్ మినీ కథ, ఊరు పేరు భైరవకోన, ఈగల్, డబుల్ ఇస్మార్ట్ సినిమాల్లో నటించింది. ఈ సినిమాల్లో తన అందాలతో కుర్రకారుకు పిచ్చెక్కించింది ఈ బ్యూటీ. సినిమాలు ఫ్లాప్ అయినా ఈ అమ్మడికి మాత్రం మంచి డిమాండ్ ఏర్పడింది. అవకాశాలు కూడా అదే రేంజ్ లో వస్తున్నాయి. టాలీవుడ్ లో గ్లామరస్ క్వీన్ గా పేరు తెచ్చుకున్న కావ్య థాపర్. ఈ రీసెంట్ గా వచ్చిన డబుల్ ఇస్మార్ట్ సినిమాలో తన అందాలతో ఆకట్టుకుంది. ప్రస్తుతం గోపీచంద్ హీరోగా నటిస్తున్న విశ్వం సినిమాలో చేస్తోంది. అలాగే ఈ భామ చేతిలో మరో రెండు సినిమాలు ఉన్నట్టు తెలుస్తోంది.



# పిచ్చి ఆకుల్లానే కనిపిస్తాయి..



ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలాముఖ్యం.. అందుకోసం జీవనశైలితోపాటు.. తినే ఆహారంలో మార్పులు చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి మంచి ఆహారంలో మెంతులు, మెంతి కూర ఒకటి.. వాస్తవానికి మెంతి గింజల ప్రయోజనాల గురించి మీరు చాలాసార్లు వినడమో.. లేదా చదివో ఉంటారు.. కానీ మెంతి ఆకులను తీసుకోవడం కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుందని మీకు తెలుసా%ౌ%? తెలియకపోతే ఈ విషయాలను తెలుసుకోండి.. ఉత్తర భారతదేశంలో చాలా మంది ప్రజలు మెంతి పరాటాలను తినడానికి ఇష్టపడతారు.. అయితే ఇది హాని కలిగించని మంచి ఆహార పదార్థం..అయితే.. రోజూ మెంతి కూర లేదా మెంతి ఆకులను తింటే శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. మెంతి ఆకులు తినడం వల్ల మధుమేహం ప్రమాదాన్ని తగ్గించువచ్చు. ఇందులో ఉండే యాంటీ డయాబెటిక్ గుణాల వల్ల డయాబెటిక్ పేషెంట్లకు సరైన ఆహారం..

మెంతికూరలోని ఔషధ గుణాలు

మెంతికూరలో ఉండే యాంటీ డయాబెటిక్ గుణాలు అందరికీ తెలిసిందే. గత కొన్నేళ్లుగా మెంతి గింజల్లోని ఔషధ గుణాలపై అనేక పరిశోధనలు జరిగాయి. సౌదీ అరేబియాలోని ఓ యూనివర్శిటీలో నిర్వహించిన ఒక పరిశోధనలో మెంతి గింజల్లో యాంటీడయాబెటిక్, యాంటీకాన్సర్, యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫెర్టిలిటీ, యాంటీపరాసిటిక్ ల్యాక్టేషన్ స్టిమ్యులెంట్, హైపోకొలెస్టెరోలేమిక్ లక్షణాలు ఉన్నాయని తేలింది.

రోజువారీ ఆహారంలో మెంతులు లేదా మెంతి కూర చేర్చుకోండి

మెంతులు ప్రోటీన్, ఫైబర్ కు గొప్ప మూలం, దాని బయోయాక్టివ్ సమ్మేళనాలు కారణంగా, దీనిని ఔషధంగా ఉపయోగించవచ్చు. పరిశోధనలో మెంతులు, మెంతికూర అనేక ఆరోగ్య సమస్యలకు ఔషధంగా ఉపయోగపడతాయని.. పలు ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చని వివరించారు. రోజువారీ ఆహారంలో మెంతులు చేర్చడం మంచి ఆలోచన అంటూ పరిశోధనలో తెలిపారు.

మధుమేహం చికిత్సలో మెంతులు మేలు చేస్తాయి

డయాబెటిస్‌లో మెంతులు వల్ల కలిగే ప్రయోజనాలపై కూడా పరిశోధనలు జరిగాయి. ఒక వ్యక్తిలో టైప్ 1, టైప్ 2 డయాబెటిస్‌తో సంబంధం ఉన్న జీవక్రియ లక్షణాలను తగ్గించడంలో మెంతి వాడకం ప్రభావవంతంగా ఉన్నట్లు కనుగొన్నారు. దీన్ని తీసుకోవడం ద్వారా, రోగుల రక్తంలో చక్కెర స్థాయి కూడా తగ్గుతుంది. రోగి గ్లూకోజ్ స్థాయి గణనీయంగా మెరుగుపడుతుంది.


మెంతికూర %-% మెంతులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి

ఇన్సులిన్-ఆధారిత టైప్ 1 డయాబెటిస్ ఉన్న రోగులలో, వారి రోజువారీ ఆహారంలో 100 గ్రాముల మెంతి గింజల పొడి.. మొత్తం కొలెస్ట్రాల్, ఎల్‌డిఎల్ లేదా చెడు కొలెస్ట్రాల్ ట్రైగ్లిజరైడ్‌లను తగ్గించడంలో సహాయపడుతుంది.

మెంతుల ఇతర ప్రయోజనాలు

మెంతిలోని యాంటీవైరల్ లక్షణాలు గొంతు నొప్పికి శక్తివంతమైన హెర్బల్ రెమెడీగా చేస్తాయి. జుట్టు రాలడం, మలబద్ధకం, పేగుల ఆరోగ్యం, కిడ్నీ వ్యాధి, హాట్‌బర్న్, మగ వంధ్యత్వం, ఇతర రకాల లైంగిక బలహీనతలకు చికిత్స చేయడంలో కూడా మెంతులు ప్రభావవంతంగా ఉన్నట్లు కనుగొన్నారు.

# పర్సనల్ లోన్ తీసుకుంటే క్రెడిట్ స్కోర్ తగ్గిపోతుందా?




ఇటీవల కాలంలో పర్సనల్ లోన్(వ్యక్తిగత రుణం) తీసుకునే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. సులభంగా యాప్ ల ద్వారా మంజూరవడం, ఎటువంటి పూచికత్తు గానీ, తనఖా గానీ, పత్రాలు గానీ అవసరం లేకపోవడంతో అందరూ వీటికి మొగ్గుచూపుతున్నారు. అత్యవసర నిధుల కోసం వీటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. అయితే పర్సనల్ లోన్ సులభంగా వస్తుంది కానీ.. అలా రావాలంటే ఒక్కటే కీలకమైన అంశం ఉంటుంది. అదే మీ క్రెడిట్ లేదా సిబిల్ స్కోర్. వ్యక్తిగత రుణాలు మీకు మంజూరు కావాలంటే మీ సిబిల్ స్కోర్ బాగుండాలి. లేకపోతే రుణం మంజూరు కాదు. ఇక్కడ గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే.. పర్సనల్ కావాలంటే సిబిల్ స్కోర్ ఉండాలి. అదే సమయంలో పర్సనల్ తీసుకోవడం ద్వారా మీ సిబిల్ స్కోర్ దెబ్బతింటుంది. ఇక్కడే గమ్మత్తైన లాజిక్ ఉంది. అది తెలియాలంటే ఈ కథనం పూర్తి వరకూ చదవండి.క్రెడిట్ స్కోర్ అనేది రుణదాతలకు మీ క్రెడిట్ యోగ్యతను సూచించే సంఖ్య. ఇది 300 నుంచి 900 మధ్య ఉంటుంది, దీర్ఘకాలికంగా అధిక స్కోర్‌లు మెరుగైన ఆర్థిక ప్రవర్తనను సూచిస్తాయి. 750 కంటే ఎక్కువ స్కోర్ అద్భుతమైనదిగా పరిగణిస్తారు. ఇది మీకు అనుకూలమైన వడ్డీ రేట్లలో వ్యక్తిగత రుణాన్ని పొందడంలో సహాయపడుతుంది. ఈ సిబిల్ స్కోర్ ఆధారంగానే వ్యక్తులకు లోన్ అర్హత, దాని వడ్డీ రేటు నిర్ణయిస్తారు. రుణదాతలు రుణాన్ని ఆమోదించే ముందు క్రెడిట్ స్కోర్ తప్పనిసరిగా తనిఖీ చేస్తారు. అధిక స్కోర్ ఉన్న వ్యక్తులకు రుణదాతలు లోన్లు సులభంగా మంజూరు చేస్తారు. క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం..

మీరు పర్సనల్ లోన్ తీసుకున్నప్పుడు మీ క్రెడిట్ స్కోర్ సానుకూలంగా, ప్రతికూలంగా ప్రభావం చూపుతుంది.

విభిన్న తరహా రుణాలు తీసుకోవాలి.. మీ క్రెడిట్ స్కోర్ అనేక అంశాల ఆధారంగా నిర్ణయిస్తారు. వాటిలో ఒకటి మీరు కలిగి ఉన్న వివిధ రకాల లోన్లు. మీరు ఒకే తరహా రుణాలు కాకుండా విభిన్న రకాల రుణాల మిశ్రమాన్ని కలిగి ఉంటే అది మీ క్రెడిట్ స్కోర్‌ను సానుకూలంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది.

సకాలంలో తిరిగి చెల్లించాలి.. మీ క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేసే ముఖ్యమైన అంశాలలో ఒకటి మీ రీపేమెంట్ చరిత్ర. మీరు పర్సనల్ లోన్ తీసుకుని, డిఫాల్ట్ లేకుండా సకాలంలో ఈఎంఐ చెల్లింపులు చేస్తే, మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపడుతుంది. రుణదాతలు మీ రీపేమెంట్ ప్రవర్తనను క్రెడిట్ బ్యూరోలకు నివేదిస్తారు. సకాలంలో చెల్లింపుల రికార్డు బాధ్యతాయుతమైన ఆర్థిక నిర్వహణను చూపుతుంది. మీ క్రెడిట్ స్కోర్‌ను పెంచుతుంది.

హార్డ్ ఎంక్వైరీ వద్దు.. మీరు పర్సనల్ లోన్ కోసం అప్లై చేసినప్పుడు, రుణదాత మీ క్రెడిట్ రిపోర్ట్‌పై క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. దీనిని హార్డ్ ఎంక్వైరీ అని కూడా అంటారు. ప్రతి హార్డ్ ఎంక్వైరీతో మీ క్రెడిట్ స్కోర్ స్వల్పంగా పడిపోతుంది. ఈ తగ్గుదల సాధారణంగా తాత్కాలికమైనదే అయినప్పటికీ ప్రభావం అయితే చూపుతంది. కొన్ని నెలల్లోనే అది మెరుగయ్యే అవకాశం కూడా ఉంది. తక్కువ వ్యవధిలో ఎక్కువ రుణ దరఖాస్తులు చేస్తే అది మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

పర్సనల్ లోన్ తీసుకున్న తర్వాత..

వ్యక్తిగత రుణం తీసుకున్న తర్వాత ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్వహించడం చాలా అవసరం. అది ఎలా చేయాలో ఇప్పుడు చూద్దాం..

మీ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేయండి.. మీ క్రెడిట్ స్కోర్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం అలవాటు చేసుకోండి. ఇది మార్పులను పర్యవేక్షించడంలో.. స్కోర్‌ను ప్రభావితం చేసే ఏవైనా వ్యత్యాసాలను సరిదిద్దడంలో మీకు సహాయపడుతుంది. ఇది మీ క్రెడిట్ స్కోర్‌పై మీ లోన్ ప్రభావాన్ని ట్రాక్ చేయడంలో కూడా మీకు సహాయపడుతుంది.

ఈఎంఐల రిమైండర్‌లు.. ఆలస్యంగా చెల్లింపులు చేయడం లేదా ఈఎంఐలను చెల్లించకుండా ఉండటం మీ క్రెడిట్ స్కోర్‌ను దెబ్బతీస్తుంది. మీ ఈఎంఐలు ప్రతి నెలా సకాలంలో చెల్లించడానికి రిమైండర్‌లు లేదా ఆటోమేటిక్ చెల్లింపులను సెటప్ చేయండి. మీకు అనేక రుణాలు లేదా క్రెడిట్ కార్డ్‌లు ఉన్నట్లయితే, ముందుగా అధిక-వడ్డీ రుణాలను క్లియర్ చేసేలా చూసుకోండి.

ఎక్కువ రుణం వద్దు.. అందించిన గరిష్ట రుణ మొత్తాన్ని రుణం తీసుకోవడానికి ఉత్సాహం కలిగినా, మీ రీపేమెంట్ సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. మీకు అవసరమైన దానికంటే ఎక్కువ రుణం తీసుకోవడం ఆర్థిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఆలస్య చెల్లింపులు, డిఫాల్ట్‌ల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది మీ క్రెడిట్ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..